ఇందల్వాయిలో కేటీఆర్‌తో సెల్ఫీ దిగుతున్న నాయకులు, అభిమానులు

రుద్రూర్ నాయకులు..

ఆర్మూర్ నాయకులు..

కేటీఆర్‌కు ఘన స్వాగతం

ఇందల్వాయి/ ధర్పల్లి/ రుద్రూర్/ ఆర్మూర్ టౌన్, అక్టోబర్ 23: ఇందల్వాయి మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తారక రామారావుకు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి జిల్లాలోని బీఆర్‌ఎస్ నాయకులు గురువారం స్వాగతం పలికారు. ఆదిలాబాద్‌కు వెళ్తున్న కేటీఆర్‌కు టోల్‌ప్లాజా వద్ద స్వాగతం పలికి సన్మానించారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

రక్తదానం చేస్తున్న పోలీస్ అధికారులు

వినాయక్‌నగర్/డిచ్‌పల్లి, అక్టోబర్24: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ కోటేశ్వర్‌రావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి, నగర సీఐ శ్రీనివాస్ రాజ్, ఆర్ఐ తిరుపతి, ఏఆర్ ఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోమ్ గార్డ్స్ మొత్తం49 మంది పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు, ట్రాఫిక్ ఏసీపీలు నాగయ్య, నారాయణ, పోలీస్ యూనిట్ ఆఫీసర్ డాక్టర్, సరళ, ఆర్ఐ సతీశ్ కుమార్, శ్రీనివాస్, జీజీహెచ్ బ్లెడ్ బ్యాంక్ డాక్టర్, రాజేశ్ తదిరతులు పాల్గొన్నారు.

7వ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

డిచ్‌పల్లిలోని పోలీసు 7వ బెటాలియన్‌లో పోలీస్ ఫ్లాగ్ డే 2024లో భాగంగా యూనిట్ దవాఖానలో వైద్యశిబిరం మెడికల్ ఆఫీసర్ అనుపమ నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 20 మంది బెటాలియన్ ఆఫీసర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు పి.వెంకటేశ్వర్లు, శ్యాంరావు, వసంత్‌రావు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మకర్తలుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలి

సుభాష్‌నగర్, అక్టోబర్24: ఆలయాల్లో ధర్మకర్తలుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్‌లోని జెండా బాలాజీ ఆలయం, శంభుని గుడి, నిజామాబాద్ మండలం గుండారంలోని రామస్వామి ఆలయం, ఆర్మూర్‌లోని జంబి హనుమాన్ దేవాలయం, నందిపేట మండలం ఖుద్వాన్‌పూర్‌లోని ఎల్లమ్మ దేవాలయం, రెంజల్ మండలం నీల గ్రామంలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయం, మెండోరా మండలం పోచంపాడ్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని నల్లకుంట మైసమ్మ ఆలయం, జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలోని మురళీధర స్వామి ఆలయం, బిచ్కుంద లోని కాశీ విశ్వనాథస్వామి ఆలయం, బాన్సువాడలోని హనుమాన్ ఆలయంలో ధర్మకర్తల మండలిని నియమించనున్నట్లు తెలిపారు.

న్యాక్ గుర్తింపు కోసం కష్టపడి పనిచేయాలి

- టీయూ ఉపకులపతి టి.యాదగిరిరావు

డిచ్‌పల్లి, అక్టోబర్ 24: ఉన్నత విద్యాసంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థికపరమైన మద్దతు లభించాలంటే న్యాక్ గుర్తింపు తప్పనిసరి అయిందని, ఇందుకోసం అందరూ కష్టపడి పనిచేయాలని టీయూ ఉపకులపతి టి.యాదగిరిరావు అన్నారు. టీయూ పరిపాలన భవనంలో ఎగ్జిక్యూటివ్ హాల్‌లో టీయూ విభాగాధిపతులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ టీయూలో మౌలిక వసతుల కల్పన, బోధన సిబ్బంది, పరిశోధకులకు అవసరమైన ప్రాజెక్టుల నిర్వహణకు, ల్యాబ్ ఏర్పాటు, విద్యార్థులు ఫెలోషిప్‌నకు న్యాక్ గుర్తింపు అనివార్యమైందని అన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ న్యాక్ గ్రేడ్ పొందడం కోసం బోధన, బోధనేతర సిబ్బంది శక్తి వంచన లేకుండా పని చేయాలని అన్నారు. సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఆరతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్, కంట్రోలర్ ఆచార్య అరుణ, నాగరాజు, సత్యనారాయణరెడ్డి, రాంబాబు, అపర్ణ, సంపత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మట్లాడుతున్న వీసీ

టీయూ మెయిన్ క్యాంపస్ తనిఖీ

టీయూలో మెయిన్ క్యాంపస్‌ను వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఎం.యాదగిరితో కలిసి తనిఖీ చేశారు. అన్ని విభాగాల్లోని తరగతి గదుల్లో కొనసాగుతున్న బోధన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపర్చుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అధ్యాపకులు సమయపాలన పాటించాలని అన్నారు. వీసీ వెంట ప్రిన్సిపాల్ ఆరతి, వైస్‌ప్రిన్సిపాల్ మావురపు సత్యనారాయణరెడ్డి, వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

వీసీకి సన్మానం

టీయూలో వీసీగా బాధ్యతలు స్వీకరించిన యాదగిరిరావును జిల్లా స్పెషల్ బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు సత్కరించారు.

బకాయిలను విడుదల చేయాలి

కంఠేశ్వర్, అక్టోబర్ 24: నగరంలో ప్రారంభిస్తున్న అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేస్తామని నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. గురువారం నగరంలోని పలు డివిజన్లలో సుమారు రూ.50 లక్షలు మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ డివిజన్ గణేశ్‌నగర్ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 14వ డివిజన్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, కల్వర్టు పనులను, 30 వ డివిజన్లు సీసీ రోడ్డు పనులను, 54వ డివిజన్ ముజాహిద్‌నగర్‌లో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను, 55వ డివిజన్ మాలపల్లి మజీద్ ముందు కాలనీలో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను 19వ డివిజన్‌లో రూ.10 లక్షలతో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను మేయర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, కార్పొరేటర్లు విక్రమ్‌గౌడ్, షకీల్, నసీర్, మీసాల సవిత శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు ముస్తాక్ అహ్మద్, సుదర్శన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ సల్మాన్, వాజిద్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న నగర మేయర్ దండు నీతూకిరణ్

హెచ్‌ఎంలకు సర్వీస్ రూల్స్‌పై శిక్షణ

మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 24: తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరికీ సర్వీస్ రూల్స్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ అనుమతితో ఆర్‌బీవీఆర్‌ఆర్ పాఠశాలలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, ప్రత్యేక అతిథిగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి హాజరయ్యారు. సభాధ్యక్షుడిగా వ్యవహరించిన ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ ఇటీవల ఉద్యోగోన్నతిపై వచ్చిన హెచ్‌ఎంలకు సర్వీస్ రూల్స్ అవగాహన కల్పించేందుకు సీనియర్ హెచ్‌ఎంలతో శిక్షణ ఇప్పించామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేశ్, మోహన్‌రెడ్డి, దృపత్‌కుమార్, సీతయ్య, సాయిరెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

రుద్రూర్, అక్టోబర్24: హైదాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాల ధ్వంసం ఘటనను నిరసిస్తూ మండల కేంద్రంలో హిందూ సంఘాల నాయకులు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యాపారులు తమ దుకాణాలను మూసి ఉంచి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అనంతరం తహసీల్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాంరాజ్, మురళీ, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగేశ్వర గుట్ట శివాలయంలో పూజలు

సారంగాపూర్, అక్టోబర్ 24: రూరల్ మండలంలోని మల్లారం గ్రామశివారులో లింగేశ్వర గుట్ట ఆశ్రమ ఆవరణలోని శివాలయంలో గురువారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి దంపతులు పూజలు చేశారు. చైర్మన్‌ను ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణమహరాజ్ శాలువాతో సన్మానించారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

సారంగాపూర్, అక్టోబర్ 24: మండలంలోని గాంధీనగర్ తండాలో ఎంపీ ధర్మపురి అరవింద్ కోటా నుంచి మంజూరైన రూ. 3 లక్షల నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గురువారం నాయకులు భూమిపూజ నిర్వహించారు. మల్లారం మాజీ ఉపసర్పంచ్ చీకోటి రవి కుమార్, సొసైటీ డైరెక్టర్ అన్నం గోపి, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం.. కాపర్ వైర్ చోరీ

చందూర్, అక్టోబర్24: మండల కేంద్రం శివారులోని వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఘటన స్థలానికి విండో చైర్మన్ ప్యారం అశోక్, ఎస్సై కృష్ణకుమార్, ట్రాన్స్‌కో ఏఈ గోపి, రైతులు వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుననట్లు పోలీసులు తెలిపారు.

హోటళ్లలో కొనసాగుతున్న తనిఖీలు

కంఠేశ్వర్, అక్టోబర్ 24: నగరంలో శానిటేషన్ అధికారులు నగరంలోని పలు హోటళ్లలో గురువారం కూడా తనిఖీలు కొనసాగాయి. పరిశుభ్రత పాటించని హోటళ్లకు జరిమానా విధించినట్లు సమాచారం. పరిశుభ్రత, నాణ్యత పాటించని హోటళ్లకు జరిమానా విధిస్తున్నాం.

సంక్షిప్తంగా..

- **నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలు-** జక్రాన్‌పల్లి, అక్టోబర్ 24: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో నిర్వహించే మల్టీ పర్పస్ వర్కర్, నర్సింగ్ రెండేండ్ల శిక్షణకు ఎస్సీ, ఎస్టీ మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా అధికారిణి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 83094 63939లో సంప్రదించాలని కోరారు.
- **నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన-** కంఠేశ్వర్, అక్టోబర్ 24: నగరంలో నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ గురువారం పలు డివిజన్లలో పర్యటించారు. 35, 50 డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి పర్యటించిన ఆయన డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్య పనులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.
- **విజయవంతం చేయాలి-** పోతంగల్, అక్టోబర్ 24: హలో మాదిగ చలో కామారెడ్డి అనే నినాదంలో ఈనెల 28న కామారెడ్డిలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహజన సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. స్థానిక సాయి బాబా ఫంక్షనహాల్ వద్ద గురువారం ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచిరామ్ కార్యకర్తలతో మాట్లాడారు. సామాజిక సేవాకార్యకర్త ఎంఏ హకీమ్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు.
- **ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి-** వినాయక్‌నగర్, అక్టోబర్24: నడుచుకుంటూ వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి ఓవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై గంగాధర్ కథనం మేరకు.. స్థానిక ఆనంద్ నగర్‌కు చెందిన శ్రీనివాస్(50) గురువారం మధ్యాహ్నం కాలకృత్యాలు తీర్చుకునేందుకు నగర శివారు ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ కాలుజారి పక్కనే ఉన్న బండరాయిపై పడి మృతి చెందాడు. స్థానికులు ఐదో టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.
- **రైలు ప్రమాదంలో యువకుడు ..-** వినాయక్‌నగర్, అక్టోబర్24: నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో గురువారం రైలు ఢీకొని ముజీబ్(26) మృతి చెందాడు. స్థానిక నిజాం కాలనీకి చెందిన యువకుడు కొజ్జా కాలనీ వద్ద రైలు పట్టాలు దాడుతున్నాడు. అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొని మృతి చెందాడు. యువకుడు పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగిందా..? లేక ఆత్మహత్యకు పాల్పడ్డడా అనే కోణంలో విచారణ చేపడుతున్నారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ-** కోటగిరి(పొతంగల్), అక్టోబర్ 24: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ గురువారం తనిఖీ చేశారు. తరగతల నిర్వహణ, బోధన, విద్యారుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, పరీక్ష ఫలితాల పెంపుకోసం కృషిచేయాలని అధ్యాపకులకు సూచించారు.
- **శిక్షణ-** ఇందల్వాయి, అక్టోబర్ 23: డిచ్‌పల్లి ప్రాజెక్టు పరిధిలోని ఇందల్వాయిలో అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్, ఆశ వర్కర్లకు సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాంపై గురువారం డిచ్‌పల్లి మానవతా సదన్‌లో శిక్షణ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బీ హాజరై మాట్లాడారు. తీవ్ర లోప పోషణతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి ప్రాజెక్టు సీడీపీవో స్వర్ణలత, సూపర్‌వైజర్లు శోభ, సునీత, శివప్రసాద్, తహీమీనా ఫాతిమ, శంకర్, దేవపాల, రంజిత్ పాల్గొన్నారు.
- **నేడు అన్నదానం-** ఇందల్వాయి, అక్టోబర్ 23: నిజామాబాద్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. టాటా గ్రూప్ ఆఫ్ చైర్మన్ టాటా రతన్ స్మారక సభను పురస్కరించుకుని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం అన్నదాన కార్యక్రమం కరపత్రాలను పంపిణీ చేశారు.

శబరిమల పాదయాత్రలో జాగ్రత్తలు పాటించండి

ఎమ్మెల్యే వేములతో మాలధారులు

భీమ్‌గల్, అక్టోబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధిస్తే పాదయాత్రగా శబరికి వస్తానని మొక్కుకున్న మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేశ్ చేంగల్ నుంచి 5 రోజుల క్రితం పాదయాత్ర ప్రారంభించి బయల్దేరి ఈ రోజు కొంపల్లి చేరుకున్నారు. వారిని కొంపల్లి రాముడి దేవాలయంలో కలిసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మహేశ్‌తో పాటు పాదయాత్రగా బాసర, మానాల, పడకల్ గ్రామాలకు చెందిన స్వాములు ఉన్నారు. స్వాములతో రామాలయంలో పూజలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో జాగ్రత్తలు పాటించాలని, రాత్రిపూట తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్వాములను కోరారు.

ఎస్సారెస్పీ గేట్ల మూసివేత

మోర్తాడ్, అక్టోబర్ 24 : శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో ఎత్తిన గేట్లను మూసివేశారు. గురువారం ప్రాజెక్ట్‌లోకి 14,454 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. కాకతీయ కాలువకు 5,800 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్లద్వారా 2,200, లక్ష్మీకాలువకు 150, మిషన్‌భగీరథకు 231, వరదకాలువకు 5 వేల క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ఉత్తర తిరుపతిక్షేత్రం గంగాస్థాన్-II నిజామాబాద్ కళ్యాణ మండపంలో 1) మేనేజర్‌గా Male అర్హత: డిగ్రీ, సాలరీ 15,000/-Month మరియు 2) ఎల్రక్టీషన్ కం ప్లంబర్ (అర్హత: డిప్లమా ఎలక్ట్రిషన్, సాలరీ 14,000/-Month ఆసక్తిగలవారు. ఆధార్, ఫోటో, స్టడి సర్టిఫికేట్స్‌తో క్రింది అడ్రసుకి సంప్రదించండి. **అనఘా షాపింగ్‌మాల్**, ఆర్.పి.రోడ్, నిజామాబాద్.

NTZ-334492

CHANGE OF NAME

★I, **MASTE MOHANDAS** (Old Surname) **S/o. MASTE RAJA GANGARAM** R/o.H.No. 15-8/11, Morthad Vill, & Mdl., Dist. Nizamabad. I have Changed my Name/Surname as **MASTHA MOHANDAS** (New Surname) **S/o. MASTHA RAJAGANGARAM**

NTZ-334777

CHANGE OF NAME

★I, **MASTE RAJA GANGARAM** (Old Surname) R/o. H.No.15-8/11, Morthad Vill, & Mdl., Dist. Nizamabad. I have Changed my Name/ Surname as **MASTHA RAJA GANGARAM** (New Surname)

NTZ-334777

CHANGE OF NAME

★I, **MASTE LINGU** (Old Surname) R/o. H.No.15-08/11, Morthad Vill, & Mdl., Dist. Nizamabad. I have Changed my Name/Surname as **MASTHA LINGU** (New Surname) **W/o. MASTHA RAJAGANGARAM**

NTZ-334777

CHANGE OF NAME

★I, **MASTE LAXMI** (Old Surname) R/o. H.No.15-08/11, Morthad Vill, & Mdl., Dist. Nizamabad. I have Changed my Name/ Surname as **MASTHA LAXMI** (New Surname) **W/o. MASTHA MOHANDAS**

NTZ-334777

NAME

I, TALLA ASHWIN KUMAR S/o SURENDER, R/o. H.No. 1-21-13, Housing board colony, Armoor municipality, VTC Armoor, Dist. Nizamabad, Telangana-503224, had changed my minor daughter's name from TALLA TANEIRA to TANVISHA TALLA, she shall be here forth be called as "TANVISHA TALLA"

[NT-339005]

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దేవాలయాల పరిరక్షణకు కృషి చేయాలి

శక్కర్‌నగర్, అక్టోబర్ 24 : దేవాలయాల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని చిలుకూ రు శివాలయ ప్రధాన అర్చకుడు, నర్సాపూర్ దివ్య సంజీవని ఆంజనేయస్వామి ఆలయ వ్యవస్థాపకుడు శ్రీ సురేశ్ ఆత్మారాం మహరాజ్ అన్నారు. గురువారం బోధన్ పట్టణ శివారులోని బోధన్–నిజామాబాద్ రహదారి పక్కనే ఉన్న నర్సా పూర్ దివ్యసంజీవని ఆంజనేయస్వామి ఆలయం లో ఆయన ఆలయాల్లో దీపారాధనకు నూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖ పరిధిలో లేని ప్రతి దేవాలయాన్ని స్థానికులు కాపాడుకోవాలని, ఆలయాల్లో నిత్య ధూపదీప నైవేద్యాలు కొనసాగేలా చూడాలని అన్నారు. ఆలయాల పై దాడులు చేస్తున్న వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సురేశ్ మహరాజ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అభిషేక్ త్రిపాఠి, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆలయాల దీపారాధనకు నూనె పంపిణీ చేస్తున్న సురేశ్ ఆత్మారాం మహరాజ్

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

శక్కర్‌నగర్, అక్టోబర్ 24 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కేవలం లక్ష్యసాధనే ధ్యేయంగా విద్యాభ్యాసం కొనసాగించి, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో జిల్లా అధికారి సోమనాథం సూచించారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల వినియోగం– దుష్ప్రభావాలు అనే అంశంపై ఆ యన విద్యార్థులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం – దుష్ప్రభావాలపై కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ సీఐ పూర్ణేశ్వర్, పట్టణ సీఐ వెంకట నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యవర ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

మాట్లాడుతున్న యాంటీ నార్కోటిక్స్ బ్యూరో జిల్లా అధికారి సోమనాథం

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల

వేల్పూర్, అక్టోబర్ 24 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్‌లో డాక్టర్ అంబేద్కర్ జీవితచరిత్ర నాటక ప్రదర్శనను ప్రారంభించి ఆయన మాట్లాడారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వేల్పూర్/మోర్తాడ్, అక్టోబర్ 24 : నియోజకవర్గంలో శుక్రవారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటించనున్నారు.

బెల్ట్‌షాప్‌పై దాడి : మద్యం స్వాధీనం

రెంజల్, అక్టోబర్ 24 : మండలంలోని కందకుర్తిలో గురువారం రాత్రి అశోక్ అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా, 24 బీర్లు, 48.180 ఎంఎల్ చీఫ్‌లిక్కర్ల సీసాలను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేశామని, వీటి విలువ రూ.9 వేలు ఉంటుందని రెంజల్ ఎస్సై సాయన్న తెలిపారు.

తాగునీటి సమస్యను తీర్చండి

ముప్కాల్ అక్టోబర్ 24: తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉదయం మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ కాలనీ వాసులు గ్రామ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చి మొరపెట్టుకున్నారు.

చేపపిల్లల పంపిణీ

ఎడపల్లి, అక్టోబర్ 24 : మండలకేంద్రంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ ధన్వాల్, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రమోటర్ అబ్బయ్య ఆధ్వర్యంలో జాన్కంపేట్, కుర్నాపల్లి, అంబం, పోచారం, ధర్మారం, ఎడపల్లి బోధన్ మండలంలోని పలు గ్రామాల గంగపుత్ర సంఘాలకు గురువారం చేపపిల్లలు పంపిణీ చేశారు. సుమారు లక్షా 48 వేల చేపపిల్లలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

దొన్కల్ చెరువులో చేపలు మృతి

మోర్తాడ్, అక్టోబర్ 24 : దొన్కల్ గ్రామానికి చెందిన పెద్దచెరువులో గురువారం దాదాపు రెండు క్వింటాళ్ల చేపలు మృతిచెందినట్లు గంగపుత్రసంఘం పెద్దలు తెలిపారు. మురికి నీరు చెరువులోకి చేరడంతోనే చేపలు మృతి చెందాయని తెలిపారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ సుజాతకు వినతిపత్రాన్ని అందజేశారు.

సంక్షిప్తంగా..

- **క్యాన్సర్ నివారణపై అవగాహన-** ఆర్మూర్ టౌన్, అక్టోబర్ 24 : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సభ్యులు చెరుకు పృథ్వీరాజ్, అంబల్ల తిరుపతి, శ్రీధర్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.
- **గ్రంథాలయం తనిఖీ-** ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 24 : పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ రియాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామన్నారు.
- **పీడీఎస్‌యూ సభకు తరలిన నాయకులు-** ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 24 : పీడీఎస్‌యూ యాభై సంవత్సరాల అర్ధశతాబ్ది ఉత్సవాలకు ఆర్మూర్ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉస్మానియా క్యాంపస్‌కు తరలివెళ్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసు గురువారం తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కైఫ్, ప్రకాశ్, రంజిత్, అరుణోదయ, తదితరులు పాల్గొన్నారు.
- **కళాశాలలో వైద్యశిబిరం-** నందిపేట్, అక్టోబర్ 24 : నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ అయోడిన్ ఉప్పు, పరిశుభ్రత ప్రాముఖ్యాన్ని వివరించారు. స్థానిక దంత వైద్యుడు నిఖిల్‌కుమార్ విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు.
- **మహజన సభలను జయప్రదం చేయండి-** బోధన్ రూరల్, అక్టోబర్ 24 : హైదరాబాద్ లో ఈ నెల 25, 26 తేదీల్లో రెండు రోజులు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర 4వ మహజన సభకు తరలిరావాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు గైని రాములు కోరారు. గురువారం మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామంలో గైని రాములు అధ్యక్షతన సమావేశం నిర్వ హించి పోస్టర్‌ను ఆవిష్కరించారు.
- **దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే-** రెంజల్, అక్టోబర్ 24 : మండలంలోని నీలా గ్రామ శివారులోని సైలానీబాబా దర్గాను చార్మినార్ పాత బస్తీ ఎంఐఎం ఎమ్మెల్యే మిర్జు ల్ఫుఖర్ బుధవారం రాత్రి దర్శించుకున్నారు. దర్గా వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేను సైలాబీ బాబా నిర్వాహకుడు వాహిద్‌బాబా స్వాగతం పలికారు. ఛాదర్ ఎక్కించిన ఎమ్మెల్యే పువ్వులు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.
- **గుర్తుతెలియని వ్యక్తి మృతి-** బాల్కొండ, అక్టోబర్ 24 : మండలంలోని వన్నెల్(బి) చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. భిక్షాటన చేస్తూ జీవనం సాగించే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు చెప్పారు.
- **మాక్లూర్ కేజీబీవీ ఎస్‌వోగా స్రవంతి-** మాక్లూర్, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారిణిగా స్రవంతి గురువారం బాధ్యతలు తీసుకున్నారని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. ఇక్కడ పనిచేసిన అనురాధ భీంగల్ కేజీబీవీ పాఠశాలకు బదిలీపై వెళ్ళారన్నారు.
- **గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు-** మాక్లూర్, అక్టోబర్ 24 : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు పశు వైద్యాధికారిణి ఉమా మసాహెర్ తెలిపారు.
- **గోదావరి మహాహారతి ప్రారంభం-** రెంజల్, అక్టోబర్ 24 : మండలంలోని కందకుర్తి గ్రామం గోదావరి నదిలో నవంబర్ 2న కార్తీక మాసం సందర్భంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు గోదావరి మహ హారతి జిల్లా అధ్యక్షుడు రచ్చ తిరుపతి గురువారం ఓప్రకటనలో తెలిపారు.
- **ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోంది-** శక్కర్‌నగర్, అక్టోబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో పాటు నిర్వీర్యం చేసేందుకు చర్యలు చేపడుతోందని భారత ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలారే సంజయ్ ఆరోపించారు. గురువారం బోధన్ పట్టణంలోని డిప్యూటీ డీఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
- **ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం** మోర్తాడ్, అక్టోబర్ 24 : కమ్మర్‌పల్లి మండ లం బషీరాబాద్ గ్రామశివారులో ఉన్న ఐటీఐ కళాశాలలో వివిధ విభాగాల్లో 155 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.
- **గుట్కా పట్టివేత -** బోధన్ రూరల్, అక్టోబర్ 24: సాలూర మండల శివారులో అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బోధన్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కాను పోలీసులు పట్టుకున్నారు. బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్రకు చెందిన మిలెంట్ అనే వ్యక్తికి చెందిన వాహనాన్ని తనిఖీ చేయగా అతడు పరారయ్యాడు. అతని వద్ద బ్యాగులో సుమరు రూ.10 వేల విలువగల గుట్కాప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.
- **108లో మహిళ ప్రసవం-** శక్కర్‌నగర్, అక్టోబర్ 24 :హంగర్గా గ్రామానికి చెందిన గున్నాస్‌బేగంను ప్రసవం కోసం బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖానకు 108 అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యంలో పురుటి నొప్పులు అధికం అయ్యాయి. ఆమెకు ఈఆర్‌పీ డాక్టర్ శరత్ సలహా మేరకు సదరు మహిళకు 108 సిబ్బంది ప్రసవం చేశారు. ప్రసవం జరిపించిన టెక్నీ షియన్ సంజీవ్‌గౌడ్, పైలట్ నయీముద్దీన్‌ను పలువురు అభినందించారు.
- **చెరువులో పడి వ్యక్తి మృతి-** ఎడపల్లి, అక్టోబర్ 24 :మండల కేంద్రంలో ఓ వ్యక్తి పులి చెరువులో పడి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఉడుత నారాయణ (43) ఫ్రిడ్జ్ మెకానిక్. బుధవారం మధ్యాహ్నం కాలకృత్యాలకు చెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు పడ్డాడు. గురువారం ఉదయం మృతదేహం పైకి తేలడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా మృతుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు ఎస్సై తెలిపారు.
- **అర్ధరాత్రి దొంగల బీభత్సం-** భీమ్‌గల్, అక్టోబర్ 24 : మండలంలోని బ డాభీమ్‌గల్‌లో బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిత్తరి లక్ష్మి తమ ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళ్లడంతో అర్ధరాత్రి దొంగలు ఇంటిలో చొరబడి మూడున్నర తులాల బంగారం, కొంత నగదును ఎత్తుకెళ్లారని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.
- **జైలు శిక్ష, జరిమానా-** బాల్కొండ, అక్టోబ ర్ 24 : మండలంలోని శ్రీరాంపూర్ ఆలయం, బాల్కొండ లింగమయ్య ఆలయాల్లో దొంగతం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్సై గోపి తెలిపారు. గండికోట గంగాధర్, పాటుకుట్ సందీప్ ఆలయాల్లో హుండీ పగు లగొట్టి డబ్బులు, వెండి వస్తువులు దొంగ త నం చేయడంతో వారిపై చేసిన ఫిర్యాదుతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అరెస్ట్ చేసిన నేరస్తులతో పాటు చార్జిషీట్ దాఖలు చేయగా ఏపీపీ రామకృష్ణ రెండు కేసులలో 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు చేయటంతో నేరస్తులు గంగాధర్, సందీప్‌కు ఆర్మూర్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముల దీప్తి 12 నెలల పాటు జైలు శిక్ష తోపాటు రూ.వెయ్యి జరిమానా విధించారని వెల్లడించారు.
- **ఆవు దాడి.. ఆటో బోల్తా.. -** ఎడపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని జాన్కంపేట్‌లో ఆవు దాడితో ఆటో బోల్తాపడి, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ రైతుకు చెందిన ఆవు పలువురిపై దాడిచేయడంతోపాటు నిజామాబాద్–బోధన్ వెళ్తున్న ఆటోను ఢీకొన్నది. దీంతో ఆటో బోల్తాపడి, అందులో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి.
- **బైక్‌పై నుంచి పడి యువకుడికి తీవ్రగాయాలు -** రెంజల్, అక్టోబర్ 24 : మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన సాహెబ్‌రావు గురువారం బైక్‌పై వెళ్తుండగా.. అదుపుతప్పి కిందపడ్డాడు. తన అత్తగారింటికి వెళ్తుండగా సాఖేడ్‌ఫాతా వద్ద బైక్ అదుపు తప్పి కిందపడడంతో తలకు, కాలు భాగంలో గాయాలైనట్లు తెలిపారు. స్థానికులు క్షతగాత్రుడిని ధర్మాబాద్ దవఖానాలో చేర్పించారు.